సాక్షి
పార్వతీపురం మన్యం

మంగళవారం । 22 । ఏప్రిల్ । 2025



తాడో.. పేడో.. తేల్చుకుందాం...

గరివిడి మండలం టీడీపీలో మునసపుట్టింది. నాయకుల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి.

- 8లో



పరిష్కార వేదికకు అర్జీల వెల్లువ

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా వినతులు పరిష్కార వేదికకు అర్జీదారుల తాకిడి వెల్లువెత్తింది.

- 8లో



చేపల మృత్యువాత

కురుపాం మండల కేంద్రంలోని సంతకో నేరు చెరువులో నాలుగు రోజులుగా చేపలు మృత్యువాత పడుతున్నాయి.

- 8లో

న్యూస్‌రీల్

కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిదేదీలేదు..



విద్యార్థులను సత్కరిస్తున్న కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పార్వతీపురంటౌన్: కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిదేదీలేదని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జేఈఈ మెయిన్స్‌లో జాతీయస్థాయిలో 137, 900, 2,864వ ర్యాంకులు సాధించిన జోగింపేట గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎస్.నందవర్ధన్ నిహాల్, ఎస్.అఖిల్, పి.జగదీశ్వరరావును దుశ్శాలువతో సోమవారం సత్కరించారు. జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో మంచి ప్రతిభ చూపాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి.ధర్మారావు మాట్లాడుతూ ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ విద్యార్థులకు రూ.40 వేలు ఖరీదు చేసే పుస్తకాలను ఉచితంగా అందించారన్నారు. పాఠశాల నుంచి 12 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడమే కాకుండా అడ్వాన్స్ పరీక్షలకు అర్హత సాధించారన్నారు.

దగా చేసిన కూటమి ప్రభుత్వం



మాట్లాడుతున్న గిరిజన సంఘ జేఏసీ నాయకులు

పార్వతీపురం: గిరిజన నిరుద్యోగులను కూటమి ప్రభుత్వం దగా చేసిందని గిరిజన సంఘ జేఏసీ నాయకులు డి.సీతారాం, ఎ.చంద్రశేఖర్, జె.బంగార్రాజు, మల్లయ్య, మధుసూదనరావు ఆరోపించారు. ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో వారు సోమవారం మాట్లాడారు. కురుపాం, పాలకొండ, పాడేరు నియోజకవర్గాల్లో జరిపిన ఎన్నికల ప్రచారంలో జీఓ నంబర్ 3ని పునరుద్ధరిస్తామని కూటమి నేతలు ప్రకటించారన్నారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ పాఠశాలల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వారి పోస్టులను డీఎస్సీలో జనరల్ కేటగిరీలో కలపడంపై అభ్యంతరం తెలిపారు. జీఓ నంబర్ 3పై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయకపోతే ఆదివాసీ ఐక్య గిరిజన సంఘం తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

మళ్లీ వచ్చిన ఏనుగులు

భామిని: వంశధార నది ఆవల ఒడిశాలోని పురిటిగూడ, గౌరి గ్రామాలకు శుక్రవారం రాత్రి వెళ్లిన ఏనుగులు ఆదివారం రాత్రి భామిని మండలం బిల్లుమడ, జొన్నగుడ్డికి చేరుకున్నాయి. పంట పొలాల్లో సంచరిస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

పీఓ చొరవ.. కోలుకున్న బాలిక

- ఆశ్రమ పాఠశాల బాలికకు మెరుగైన వైద్యం
- విశాఖ కేజీహెచ్‌లో 50 రోజుల పాటు చికిత్స
- క్షేమంగా పాఠశాలకు చేరుకున్న చిన్నారి



పీఓ యశ్వంత్‌కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న విద్యార్థిని, కుటుంబ సభ్యులు

సీతంపేట: ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్ రెడ్డి చొరవ ఫలించింది. సీతంపేట గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న చిలకల అవనికి మెరుగైన వైద్యసేవలు అందాయి. ఊపిరితిత్తులు, కాలేయ సమస్యకు 50 రోజుల పాటు కేజీహెచ్‌లో చికిత్స పొంది ప్రాణాపాయ స్థితి నుంచి బాలిక బయటపడింది. రేగిడి ఆమదాలవలస మండలం గడబపేట నుంచి పాఠశాలకు సోమవారం చేరుకుంది. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యసేవలు అందేలా కృషిచేసిన పీఓకు బాలిక తల్లిదండ్రులు ఆయన కార్యాలయానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డీడీ అన్నదొర, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయపార్వతి, హెచ్‌డబ్ల్యూఓ పాలక అమల తదితరులు పాల్గొన్నారు.

అభ్యంతరాల స్వీకరణ గడువు పెంపు

విజయనగరం ఫోర్ట్: రాష్ట్రీయ బాలస్వస్థలో పోస్టులకు అభ్యర్థుల నుంచి అభ్యంతరాల స్వీకరణకు ఈ నెల 30వ తేదీ వరకు గడువు పొడిగించినట్టు డీఎంహెచ్‌ఓ డాక్టర్ జీవనరాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఒడిశా కవ్వింపు చర్యలకు..

అడ్డుకట్ట ఏదీ?



ఆంధ్రాలోనే ఉంటామని, సహకరించాలని రాజన్నదొరకు వినతిపత్రం అందిస్తున్న కొటియాలోని ఆరు గ్రామాల గిరిజనులు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర

- ఆంధ్రాలోనే ఉంటామని కొటియా గిరిజనులు అంటున్నారు..
- అక్కడి ప్రభుత్వ పథకాల లబ్ధిని తిరస్కరించేందుకు వారంతా సిద్ధమే..
- గిరిజనులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత కలెక్టర్, ఎస్పీ, కూటమి ప్రభుత్వానిదే..
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవ చూపుతారని ఆశిస్తున్నా..
- మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు పీడిక రాజన్నదొర

సాక్షి, పార్వతీపురం మన్యం/సాలూరు: ఆంధ్రా–ఒడిశా సరిహద్దులోని సాలూరు నియోజకవర్గ పరిధి వివాదాస్పద కొటియా గ్రామాల గిరిజన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు రక్షణ కల్పించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు పీడిక రాజన్నదొర కోరారు. సాలూరులో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొటియాలో ఉన్న 21 గ్రామాల సమస్య స్వాతంత్య్రం వచ్చిన నాటి నుంచి అలానే ఉందని గుర్తు చేశారు. తాను పుట్టకముందు నుంచే ఈ సమస్య ఉందని.. నానాటికీ పెరుగుతోందే తప్ప, తగ్గడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో టీడీపీ ప్రభుత్వం అక్కడ జన్మభూమి కార్యక్రమం చేపట్టిందని.. అప్పటి నుంచే ఒడిశా ప్రభుత్వం, అక్కడి అధికారుల కవ్వింపు, దూకుడు చర్యలు మరింతగా ఎక్కువయ్యాయని.. గిరిజనులను ఇబ్బందులు పెట్టడం అధికం చేశారని చెప్పారు. మన ప్రభుత్వ భవనాలు, ఇతర ఆస్తులను కూలుస్తూ, కార్యకలాపాలను అడ్డుకుంటున్నారని తెలిపారు.

అనేకమార్లు గ్రామాల్లో కాలినడకన పర్యటించా..

తాను రాజకీయాల్లోకి వచ్చి 20 సంవత్సరాలు దాటుతోందని.. ఎమ్మెల్యే అయిన తర్వాత మొదటిసారి ధూళిభద్ర మీదుగా కొటియాకు 2018లో నడిచి వెళ్లానని తెలిపారు. పలుమార్లు కొటియా గ్రామాల్లో పర్యటించి, అక్కడి ప్రజలతో మాట్లాడినప్పుడు వారంతా ఆంధ్రాలోనే ఉండేందుకు మొగ్గు చూపారని చెప్పారు. ఎగువ కొటియా, దిగువ కొటియా వంటి కొన్ని గ్రామాలు మినహా.. మిగిలిన చాలా వరకు గ్రామాల ప్రజలంతా ఇదే స్పష్టం చేశారని గుర్తు చేశారు. వారి కోసం మన రాష్ట్రం నుంచి ఏమీ చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ల వద్దకు వెళ్లి మొర వినిపించుకున్నా.. అండగా నిలవలేకపోతున్నారని తెలిపారు. 2021లో తాను, అప్పటి ఐటీడీఏ పీవో కూర్మనాథ్ ఆ గ్రామాల పర్యటనకు వెళ్తే.. అక్కడి వారు దండయాత్ర చేశారని గుర్తు చేశారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌ను కలవడానికి అపాయింట్‌మెంట్ తీసుకున్నారని చెప్పడంతో తాము వెనుదిరగాల్సి వచ్చిందన్నారు. తాము పర్యటిస్తున్నామని తెలిసే.. అటు వైపు నుంచి మూడు ప్లాటూన్ల పోలీసులు, రాజకీయ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున దండయాత్రగా వచ్చారని తెలిపారు. మన వైపుగా ఎవరి వైపు నుంచీ కనీస మద్దతు లేకపోవడం బాధ కలిగించిందన్నారు.

న్యాయస్థానంలో ఉన్న అంశమిది..

తాను ముఖ్యమంత్రి చంద్రబాబునో, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌నో, గిరిజన శాఖ మంత్రినో విమర్శించడం లేదని.. గిరిజనులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నానని రాజన్నదొర చెప్పారు. న్యాయస్థానం పరిధిలో స్టేటస్ కో ఉన్న అంశంపై ఒడిశా దూకుడు చర్యలను అడ్డుకోవాలని కోరుతున్నామన్నారు. కోర్టు ధిక్కారం కేసు కూడా పెండింగ్‌లో ఉందని చెప్పారు. గిరిజనులు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కూడా డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

ఒడిశా ప్రభుత్వ పథకాలను అప్పగించేందుకు గిరిజనులు సిద్ధం

ఒడిశా ప్రభుత్వం కల్పిస్తున్న రేషన్‌కార్డులు, ఆధార్ కార్డులు, పింఛన్లు, ఇతర పథకాలేవీ తమకు అవసరం లేదని.. అప్పగించేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎగువగంజాయిభద్ర, ఎగువశెంబి, దిగువశెంబి, ధూళిభద్ర, నేరెళ్లవలస, పనుకులోవ గ్రామాల వారు వచ్చి తనను కలిశారని ఆయన తెలిపారు. ఒడిశా అధికారులు పెడుతున్న బాధలను భరించలేకపోతున్నామని అంటున్నారని.. త్వరలోనే మరికొన్ని గ్రామాల ప్రజలూ వస్తారని.. వారందరినీ తీసుకుని జిల్లా కలెక్టర్, ఎస్పీల వద్దకు వెళ్తామని రాజన్నదొర చెప్పారు. వారికి రక్షణ బాధ్యత కలెక్టర్, ఎస్పీలదే అని స్పష్టం చేశారు. 'ఒడిశా అధికారులు చాలా చులకనగా మాట్లాడుతున్నారు. మీ అధికారులకు, మీ ప్రభుత్వానికి సత్తా లేదని, దమ్మూధైర్యం లేదని వారు అంటున్నట్లు గిరిజనుల ద్వారా తెలుస్తోంది. ఈ మాటలు వినడానికి చాలా బాధగా ఉంది. ఇప్పటికైనా గిరిజన శాఖ మంత్రి దృష్టి సారించాలి. ఇటీవల లోక్‌సత్తా కూడా ఆ ప్రాంతాల్లో పర్యటించేందుకు అనుమతి కోరారు. నేను వెళ్లకపోవడానికి కారణం ఉంది. ఈ అంశాన్ని రెచ్చగొడుతున్నట్లు నా మీద నింద లేస్తారు.. ఇప్పుడు వారంతా నా దగ్గరకు వచ్చి సమస్యను మొర పెట్టుకున్నారు. అందుకే ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టిలో పెట్టాలనుకుంటున్నా' అని తెలిపారు.

గనుల కోసమని అప్పుడు విమర్శించారు.. ఇప్పుడు తవ్వుకుంటే ఏం చేస్తున్నారు?

నవంబరు 2021లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ భువనేశ్వర్‌లో కలిసి చర్చిస్తే... ఇప్పుడున్న మంత్రి విమర్శలు చేశారని, గనుల బేరాలంటూ లేనిపోని ఆరోపణలకు దిగారని గుర్తు చేశారు. ఇప్పుడు అదే ఒడిశా వారు.. అక్కడున్న గనులను మనవైపు నుంచి తవ్వుకుంటూ పోతోంటే, మన మంత్రి, కూటమి నాయకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. 'మన పాఠశాల భవనాలు, అంగన్‌వాడీ భవనాలు పడగొడుతున్నారు. తాగునీటి పైప్‌లైను పనులను అడ్డుకుంటున్నారు.. పోలీస్‌స్టేషన్‌లకు తీసుకెళ్తున్నారు. గిరిజనులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యేగా, గిరిజన శాఖ మంత్రి ఎందుకు స్పందించడం లేదు? అని మంత్రి సంధ్యారాణిని ఉద్దేశించి ప్రశ్నించారు. అప్పట్లో గోబ్యాక్ ఆంధ్రా అంటూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్వయంగా అన్నారని.. తాము గట్టిగా వ్యతిరేకించామని... అదే మంత్రి గిరిజన యూనివర్సిటీ శంకుస్థాపనకు వస్తే గౌరవంగానే స్వాగతిస్తే టీడీపీ వారు విమర్శలకు దిగారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నారు.. ఎందుకు కూటమి నాయకులు నిలదీయడం లేదని ప్రశ్నించారు.

మూడు చోట్లా ఉన్నది కూటమి ప్రభుత్వాలే..

తాము అధికారంలో ఉన్నప్పుడు ఏపీలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉందని.. ఒడిశాలో బీజేడీ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉన్నాయని.. మూడూ వేర్వేరు ప్రభుత్వాలు ఉండటం వల్ల ఏమీ సాధించలేకపోవచ్చని రాజన్నదొర అభిప్రాయపడ్డారు. ఇప్పుడు ఏపీ, ఒడిశా, కేంద్రంలో ఒకే కూటమి ప్రభుత్వాలు ఉండడం వల్ల సమస్య సానుకూలంగా పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. కొటియా సమస్యపై ప్రత్యేక దృష్టిసారించి పరిష్కరించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకూ కొటియా సమస్యపై పూర్తి అవగాహన ఉందన్నారు. గిరిజనులను రక్షించాలని ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

భయం గుప్పిట్లో కొటియా పల్లెలు

- ఇళ్లలోకి ప్రవేశించి ఒడిశా పోలీసుల దౌర్జన్యం

సాక్షి, పార్వతీపురం మన్యం/సాలూరు: కొటియా పల్లెల్లో ఒడిశా వీరంగం కొనసాగుతోంది. గ్రామాల్లోకి చొరబడుతున్న ఆ రాష్ట్ర పోలీసులు.. భయోత్పాతం సృష్టిస్తున్నారు. వరుసగా రెండోరోజు కూడా వీరి దుందుడుకు చర్యల వల్ల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సోమవారం ఆరు గిరిజన గ్రామాల ప్రజలు సాలూరు వచ్చి.. తాము ఆంధ్రాలోనే ఉంటామని, అందుకు సహకారం అందించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరను కలిసి విన్నవించుకున్నారు. విషయం తెలిసి.. సాయంత్రం ఒడిశా పోలీసులు ఐదు జీపుల్లో ధూళిభద్ర గ్రామానికి చేరుకున్నారు. మగ పోలీసులు బయట ఉండగా.. మహిళా పోలీసులు ఇళ్లలోకి ప్రవేశించి, బీభత్సం సృష్టించినట్లు గ్రామస్తుల ద్వారా తెలుస్తోంది. 'ఇళ్లలో మగవారేరీ? ఎక్కడికి వెళ్లారు. వచ్చిన వెంటనే పొట్టంగి పోలీస్ స్టేషన్‌కు పంపించాల'ని హెచ్చరించి వెనుదిరిగినట్లు బాధిత గిరిజనులు చెబుతున్నారు. చోడుపల్లి సారబు ఇంట్లో సామగ్రిని చిందరవందర చేశారు. సారబుతోపాటు.. మరో నలుగురి పేర్లు చెప్పి, స్టేషన్‌కు రావాలని హెచ్చరించారు. ఒడిశా పోలీసులు గ్రామంలోకి ప్రవేశించడంతో ఏం జరుగుతుందోనని గిరిజనులంతా హడలిపోయారు. మళ్లీ ఏ క్షణం వారొచ్చి ఊరు మీద పడతారోనని భయంభయంగా గడుపుతున్నారు. ఆంధ్రా పోలీసులు తమకు రక్షణగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

చెరువుల పరిరక్షణ బాధ్యత పంచాయతీ అధికారులదే..

పార్వతీపురంటౌన్: పంచాయతీ పరిధిలోని చెరువులు, ఇతర ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత పంచాయతీ అధికారులదేనని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తేల్చిచెప్పారు. రెవెన్యూ, సర్వే, పోలీస్ అధికారుల సమన్వయంతో జిల్లా పంచాయతీ అధికారి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదుపై కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ సచివాలయంలో అందజేసిన పింఛన్ దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. వేసవి దృష్ట్యా ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు.

పేదల భూములు జోలికొస్తే ఊరుకోం



పార్వతీపురం పట్టణంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పేదల భారీ ర్యాలీ

- అన్యాక్రాంత పనులు మానుకోవాలని ఎమ్మెల్యేకు హితవు
- బంటువానివలస స్థల వివాదం పరిష్కరించాలని డిమాండ్
- పట్టణంలో ర్యాలీ, కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపిన ప్రజాసంఘాల నాయకులు



జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభికకు వినతి పత్రం అందజేస్తున్న నిర్వాసితులు

పార్వతీపురంటౌన్: పార్వతీపురంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది.. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం సాగిస్తున్న వామపక్షనాయకుల భూములు, స్థలాలకు రక్షణ కరువైందని సీపీఎం నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లాలో అనేక చెరువులు, గెడ్డలు, పోరంబోకు స్థలాలు కబ్జాకు గురయ్యాయని, వాటిని పట్టించుకోకుండా పేదలు, నిర్వాసితుల భూములను స్వాధీనం చేసుకోవడాన్ని ఖండించారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, ఏపీ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం పార్వతీపురం పాతబస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర దౌర్జన్యాలను ఖండిస్తూ... ఖబడ్దార్ ఎమ్మెల్యే అంటూ నినదించారు. కలెక్టరేట్ ఆవరణలో బైఠాయించి ఎమ్మెల్యే తీరుపై నిరసన తెలిపారు. అనంతరం పేదల భూముల స్వాధీనాన్ని ఆపాలంటూ జాయింట్ కలెక్టర్ శోభికకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిసారీ రెడ్‌బుక్ తెరుస్తామని భయపెడుతోందని, నిర్వాసితులు, పేదలపై రెడ్‌బుక్ తెరిస్తే మాత్రం వందరెట్లు ఎర్ర జెండాలు ఎక్కుపెడతామని హెచ్చరించారు. పేదలకు న్యాయం చేస్తామని ఓట్లు అడిగి గెలిచి నేడు భూస్వాములకు, కార్పొరేట్లకు న్యాయం చేకూర్చడమే పనిగా పెట్టుకున్న ఎమ్మెల్యే విజయచంద్ర తీరు మార్చుకోవాలన్నారు. లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఆదేశాలకు తలొగ్గి అధికారులు పనిచేయడం తగదన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కొల్లి సాంబమూర్తి, వి.ఇందిర, కె.రామస్వామి, మర్రి శ్రీను, రెడ్డి ఈశ్వరరావు, కోరాట ఈశ్వరరావు, సీతారాం, బి.సూరిబాబు, ఎస్.ఉమ, పి.రాము, నిర్వాసితులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అన్యాయం



పేదల భూములపై దౌర్జన్యాలకు పాల్పడడం అన్యాయం. వరహాలగెడ్డ, దేవునిబందను ఆక్రమించి పెద్దపెద్ద భవనాలు నిర్మిస్తున్నా తహసీల్దార్, కలెక్టర్ ఎందుకు పట్టించుకోవడం లేదు. ఎమ్మెల్యే ఆదేశం లేకుండా బుల్డోజర్‌తో దాడి చేయకూడదని పాఠాల్లో చదువుకున్నారా?. ప్రజలకు సేవచేయని ఎమ్మెల్యేను అందరూ వ్యతిరేకించాలి.

– ఎం. కృష్ణమూర్తి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు

కబ్జాలు మానుకోవాలి



అధికార హోదాలో ఉన్న ఎమ్మెల్యే, అధికారులు పేదల భూములు స్వాధీనం చేసుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలి. ఇప్పటికే రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగి అనేక దుర్మార్గమైన పనులకు అధికారులు పూనుకోవడం విచారకరం. ఇదే తీరు కొనసాగిస్తే భవిష్యత్‌లో ప్రజాగ్రహానికి గురికాకతప్పదు.

– కె.గంగునాయుడు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి

ఉద్యమిస్తాం



తోటపల్లి నిర్వాసితుల పోరాటం సమయంలో నాటి ప్రభుత్వం నిర్వాసితులకు ఆదుకునేందుకు భూములు ప్రకటించింది. వాటి ఆధారంగా అధికార రాజముద్రతో పొందిన భూ పట్టాలు ఉన్నప్పటికీ నేటి కార్పొరేట్ ఎమ్మెల్యేలు వాటిని తారుమారు చేస్తున్నారు. స్వలాభం కోసం ఆ భూములను స్వాధీనం చేసుకునేందుకు పన్నాగాలు పన్నుతున్నారు. వీటిని సహించేది లేదు. రాజకీయ నాయకులు, అధికారులు ఎంతటి దౌర్జన్యాలకు ఒడిగట్టినా భూములు విడిచిపెట్టే ప్రసక్తే లేదు. మే 10వ తేదీలోగా జిల్లాలో ఉన్న భూ సమస్యలన్నింటినీ పరిష్కరించాలి. లేనట్‌లైతే ప్రజా సంఘాల నుంచి భారీ ఉద్యమం తప్పదు.

– బంటు దాసు, నిర్వాసితుల సంఘం జిల్లా కార్యదర్శి

- ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లిన కలెక్టరేట్
- ఎన్నికల హామీలు అమలుచేయాలని డిమాండ్

నిరసన హోరు



సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయాలని కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు

పార్వతీపురంటౌన్: కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలన, నిర్ణయాలపై జనాగ్రహం పెల్లుబికింది. నిరసన ప్రదర్శనలతో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ సోమవారం దద్దరిల్లింది. కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రతివారం ఫిర్యాదులు అందజేస్తున్నా ఫలితం లేదంటూ ఆందోళన వ్యక్తంచేశారు.


- అధికారంలోకి వచ్చి పదినెలలు పూర్తయినా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలులో కూటమి ప్రభుత్వ జాప్యంపై సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు ఎం.గోపాలరావు మండిపడ్డారు. తక్షణమే సూపర్ సిక్స్ పథకాలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఫీజురీయింబర్స్‌మెంట్, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు రూ.1500 ఆర్థికసాయం తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఉపాధిహామీ వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.
- సాక్షి సంతకం పేరుతో భూమిని లాక్కోవడం అన్యాయమని, మక్కువ మండలం సీబిల్లి పెద్దవలస పంచాయతీకి చెందిన గిరిజనుడు దీసరి అప్పలస్వామికి న్యాయం చేయాలంటూ రైతు కూలీ సంఘం నాయకుడు పి.శ్రీనుబాబు డిమాండ్ చేశారు. కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.
- ఎస్సీ వర్గీకరణలో రెల్లి, ఉపకులాలకు కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందంటూ రెల్లి సంక్షేమ సంఘం నాయకుడు జి.డానియల్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన చేశారు. అనంతరం కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.
- కొటియా గ్రామాలైన పగలచెన్నూరు, పట్టుచెన్నూరు, కొదమ, గంజాయిభద్ర పంచాయతీల్లోని పాఠశాలల్లో జాతాపు కులానికి చెందిన వలంటీర్లను నియమించాలని గిరిజనులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.



గిరిజనుల భూములకు భరోసా కల్పించాలని కలెక్టరేట్ వద్ద రైతు కూలీ సంఘం నాయకుల నిరసన



ఎస్సీ వర్గీకరణలో అన్యాయం జరిగిందంటూ కలెక్టరేట్ వద్ద నిరసన



జాతాపు వలంటీర్లను నియమించాలని నిరసన తెలుపుతున్న గిరిజనులు

గిట్టుబాటు ధరలు కల్పించాలని ధర్నా

సీతంపేట: అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ సీతంపేట ఐటీడీఏ ఎదుట గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజనులు సోమవారం ధర్నా చేశారు. కొండచీపుళ్లకు సరైన మద్దతు ధర లేకపోవడంతో అమ్మకాలు చేయలేకపోతున్నామంటూ ఆందోళన వ్యక్తంచేశారు. చింతపండు, పసుపు, జీడి ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని కోరారు. ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్.తవుడు, త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.



ఐటీడీఏ ఎదుట కొండచీపుళ్లతో గిరిజనుల ఆందోళన

క్లుప్తంగా

విశ్రాంత హోంగార్డుకు 'చేయూత'



రామారావుకు చేయూత కింద చెక్ అందజేస్తున్న ఎస్పీ వకుల్ జిందల్

విజయనగరం క్రైమ్ : పోలీసు శాఖలో హోంగా ర్డుగా పని చేసి ఇటీవల పదవీ విరమణ పొం దిన కాజా రామారావుకు చేయూత కింద రూ.3లక్షలు సోమవారం అందజేశారు. డీపీఓలో ఎస్పీ వకుల్ జిందల్ తన చాంబర్‌లో హోంగార్డు సిబ్బంది ఒక్క రోజు కేటాయించిన డ్యూటీ అలవెన్స్‌ను రామారావుకు చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బందిలో ఐక్యమత్యా నికి ఇలాంటి సాయాలు మరింత దోహదపడ తాయన్నారు. కార్యక్రమంలో ఏఏ శ్రీనివాలస రావు, హోంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్ఐ రమేష్‌కు మార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



సారిపల్లి గ్రామ పెద్దలకు నగదు అందిస్తున్న బొత్స చైతన్య

నెల్లిమర్ల రూరల్: మండలంలోని సారిపల్లిలో జగద్గురు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి బొత్స లక్ష్మణరావు తన యుడు బొత్స చైతన్య రూ.లక్ష విరాళాన్ని అం దజేశారు. సోమవారం విజయనగరంలోని తన నివాసంలో ఆలయ కమిటీ ప్రతినిధులకు తన వంతుగా నగదు అందించారు. ఈ సంద ర్భంగా కమిటీ సభ్యులు చైతన్యకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బెల్లం ఊట ధ్వంసం



పోలీసులు స్వాధీనం చేసుకున్న సారా తయారీకి ఉపయోగించిన డ్రమ్ములు

వీరఘట్టం: మండలంలోని చిన్నగోర శివారు ప్రాంతంలో సారా తయారు చేసేందుకు ఉం చిన 1200 లీటర్ల బెల్లం ఊటలను సోమవారం ధ్వంసం చేసినట్లు ఎస్.ఐ జి.కళాధర్ తెలిపారు. సారా తయారీ చేస్తున్నట్లు వచ్చిన సమాచారంతో తమ సిబ్బందితో వెళ్లగా సారా తయారీదారులు పరారైనట్లు ఎస్.ఐ తెలిపారు. సారా తయారీకి ఉపయోగించిన ప్లాస్టిక్ డ్రమ్ములను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

పూసపాటిరేగ : భోగాపురం మండలం ముక్కాం గ్రామంలో అనధికారంగా 12 మద్యం సీసాలు కలిగి ఉన్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు భోగాపురం ఎక్సైజ్ సీఐ రవికుమార్ తెలిపారు. భోగాపురం, పూసపాటిరేగ మండ లాల్లో నాలుగు నెలల కాలంలో 38 అనధికార మద్యం దుకాణాలపై కేసులు నమోదు చేసి 355 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

918 లీటర్ల సారా ధ్వంసం



సారాను ధ్వంసం చేస్తున్న సిబ్బంది

పార్వతీపురం టౌన్: గతంలో పలు కేసుల్లో పట్టుబడిన సారా, మద్యం సోమవారం ధ్వం సం చేసినట్టు ఎక్సైజ్ సీఐ సురేష్‌కుమార్ తెలి పారు. పట్టణ శివారుల్లో 918 లీటర్ల సారా, 17 లీటర్ల మద్యం ధ్వంసం చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సారా రవాణా, తయారీ, అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టామ న్నారు. క్రమం తప్పకుండా దాడులు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. గతంలో సారా కేసుల్లో పరారీలో ఉన్న పట్టణానికి చెందిన కోలా విజయ్, పాలకొండ కార్తీక్, కోలా పెంటయ్య లను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. పదే పదే సారా కేసుల్లో పట్టుబడుతున్న బోమ్మాలి శ్రీనివాసరావు బైండోవర్ ఉల్లఘం చిన కారణంగా తహసీల్దార్ ఆధ్వర్యంలో రూ.40 వేలు జరీమానా చెల్లించాలని నోటీ సులు జారీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమం లో ఎస్ఐలు యు.నాగేశ్వరరావు, రేవతమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹122	₹214	₹224

- గరివిడి టీడీపీ క్యాడర్‌లో ముసలం
- ఏడాది తిరగక ముందే తమ్ముళ్ల మధ్య లుకలుకలు
- గరివిడి గోశాలలో వేర్పాటు సమావేశం
- మండల నాయకత్వంపై తిరుగుబావుటా
- ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసేందుకు తీర్మానం

తాడో.. పేడో.. తేల్చుకుందాం...



చీపురుపల్లి: 'అంతా ఆ ఇద్దరి ఇష్టమేనా.. మిగిలిన వారెవ్వరూ పనికి రారా... ఆ ఇద్దరు ఎలా చెబితే అలా నడుచుకోవాలా... ఆ ఇద్దరు చెబితేనే అధికా రుల పని చేయాలా.. వేదికలపై అవమానించినా భరించాలా... అధికారులను సైతం ఆ ఇద్దరు ఇష్టా నుసారంగా భయపెడుతూ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీ స్తున్నా పట్టించుకోరా... ఆ ఇద్దరే కావాలో లేక మనం కావాలో తేల్చుకుందాం... ఈ సారి మండల పార్టీ అధ్యక్ష పదవి తూర్పుకాపు సామాజిక వర్గానికే ఇవ్వాలి.. నేరుగా ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు దగ్గరే తాడో పేడో తెల్చుకుందాం..' ఇదీ గరివిడి మండలంలో టీడీపీ మండల నాయకత్వానికి వ్యతి రేకంగా ఓ సీనియర్ లీడర్, మాజీ వైస్ ఎంపీపీ, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆధ్వర్యంలో గరివిడి మండల పరిషత్ కార్యాలయానికి అతి సమీపంలోని ఓ టీడీపీ నేత గోశాలలో క్యాడర్ ఆది వారం రాత్రి రహస్యంగా నిర్వహించిన వేర్పాటు సమావేశంలో హాజరైన పది పంచాయతీలకు చెం దిన దాదాపు 35 మంది నాయకులు కలిసి చేసు కున్న తీర్మానం.

మొత్తం మీద సరిగ్గా ఏడాది తిరగక ముందే అధికార టీడీపీ క్యాడర్‌లో విబేధాలు భగ్గుమంటు న్నాయి. ఏడాది కాలంలో క్యాడర్‌లో గ్రూపులుగా విడిపోయి ఆధిపత్యం కోసం సమావేశాలు నిర్వ హించుకునే స్థాయికి వచ్చాయి. దీనికి గరివిడి మం డల టీడీపీలో ముసలం చక్కని ఉదాహరణగా నిలుస్తుంది. ఓట్లు వేసి గెలిపించిన ప్రజల కోసం పట్టించుకునే తీరిక లేని టీడీపీ క్యాడర్ ఇలా ఆధి పత్యం కోసం వెంపర్లాడుతున్న తీరును చూసి సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఆ ఇద్దరు కావాలా.. మేం కావాలా..?

గరివిడి మండలంలోని టీడీపీలో ఆ ఇద్దరు నాయ కత్వం వహిస్తున్నారు. ఇద్దరూ ఒక్కటై పార్టీ క్యాడ ర్‌పై సొంతంగా రెడ్ బుక్ రాజ్యాంగం నడుపుతు న్నారనేది అసమ్మతి వర్గం రహస్య సమావేశంలో మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది. పలు రకాల పను లపై ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినా తాము కూడా వారితో ఫోన్‌లు చేయించుకుంటే తప్ప పనులు జరగకపోవడం అన్యాయమనేది అసమ్మతి వర్గం సమావేశంలో చర్చించుకున్నట్లు సమాచారం . అందుకనే ఆ ఇద్దరు కావాలో లేక తాము కావాలో తేల్చేయాలని అధిష్టానం వద్దకు వెళ్లేందుకు సిద్ధమ వుతున్నట్లు తెలిసింది.

మండల పార్టీ అధ్యక్ష పదవి కాపులకు ఇవ్వాల్సిందే...

మరికొద్ది రోజుల్లో మండల పార్టీ అధ్యక్ష పదవుల కేటాయింపులు జరగనున్న నేపథ్యంలో అసమ్మతి వర్గం ఈ రహస్య సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఇంతవరకు గరివిడి మండల పార్టీ అధ్యక్షుడిగా బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ఓ నాయకుడు వ్యవహరిస్తున్నారు. ఈ సారి కూడా ఆయన్నే కొనసాగించేందుకు అధిష్టానం మొగ్గు చూపుతోందని తెలుసుకున్న అసమ్మతి వర్గం రహస్య సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ దఫా మండల పార్టీ అధ్యక్ష పదవిని తూర్పు కాపులకే ఇవ్వాలనే డిమాండ్ అధిష్టానం ముందు ఉంచాలని రహస్య సమావేశంలో తీర్మానం చేసుకున్నట్లు సమాచారం.

విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల పంపిణీ



దివ్యాంగులకు లాప్‌ట్యాప్‌లు అందజేస్తున్న కలెక్టర్ డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్

విజయనగరం అర్బన్: ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభా వంతులు మరియు వయో వృద్ధులు సహాయ సంస్థ వారి ఆర్థిక సౌజన్యంతో రూ.63 లక్షల విలువ గల రుణాలను 18 మంది దివ్యాంగులకు కలెక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ వారి ద్వారా డిగ్రీ ఆపై కోర్సులు రెగ్యులర్‌గా చదువుతున్న 29 మం ది దివ్యాంగులకు రూ.11.60 లక్షలు (ఒక్కొక్కరికి రూ.40 వేలు) 29 ల్యాప్‌టాప్‌లు, మూగ, చెముడు అభ్యర్థులకు రూ.60 వేలు విలువ గల 6 టచ్ ఫోన్‌లు, మూడు చక్రాల సైకిళ్లు 2, వీల్‌చైర్లు 2, పం పిణీ చేశారు.

బాల్య వివాహాలు అరికట్టాలి : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్

పార్వతీపురం టౌన్: బాల్య వివాహాలు అరికట్టాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశిం చారు. జిల్లా, మండల స్థాయి అధికారులతో సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల పట్ల విస్తృత అవగాహన కల్పించా లన్నారు. తల్లిదండ్రుల నుంచి అంగీకారం పొం దాలని అందుకు బాల్య వివాహాల వలన కలిగే దు ష్ప్రభావాల గూర్చి స్పష్టంగా వివరించాలన్నారు. వివిధ కుటుంబ పరిస్థితులు, సామాజిక పరిస్థితుల రీత్యా బాల్య వివాహాలకు వెళ్లే అవకాశం ఉంద న్నారు. సామాజిక స్థితిగతుల పట్ల వివరంగా చెప్పాలని ఆదేశించారు. చిన్న వయస్సులో వివాహం చేయడం వల్ల బాల్యం కోల్పోతారని, చదువు, ఆరోగ్యం కోల్పోతారని. వారికి ఉన్న ఆశలు, ఆశయాలు సాధించే అవకాశం కోల్పోయే పరిస్థితులు ఎక్కువగా ఉంటుదన్నారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులకు వివరించాలన్నారు.

తాగు నీటి సమస్య తలెత్తరాదు

జిల్లాలో తాగు నీటి సమస్య తలెత్తరాదని కలెక్టర్ ఆదేశించారు. కొన్ని మండలాల్లో తాగునీటి సమస్య తలెత్తుతున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయ ని, వాటి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి తక్షణం పునరు ద్ధరించాలని ఆదేశించారు.

యశ్వంత్‌కి బంగారు పతకం



బంగారు పతకం అందుకుంటున్న యశ్వంత్

విజయనగరం అర్బన్: విద్యా శాఖ, సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ రాష్ట్ర స్పెషల్ ఒలింపిక్ భారత్ కమిటీ సం యుక్త నిర్వహణలో సోమవారం నూజివీడు హీల్ పారడైజ్ స్కూల్ అగిరిపల్లిలో ప్రారంభమైన రాష్ట్ర స్థాయి స్పెషల్ ఒలింపిక్ భారత్-2025 క్రీడా పోటీ లలో తొలి రోజున జిల్లాకు చెందిన ఇనుముల యశ్వంత్ 50 మీటర్ల క్రిపుల్డ్ వాక్ క్రీడాంశంలో బం గారు పతకాన్ని సాధించాడు. ప్రజ్ఞా వైకల్యం, ఆటి జం, డౌన్ సిండ్రోమ్, మస్తిష్క పక్షవాతం వైకల్యాలున్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఈ నెల 23 వరకు జరిగే ఈ పోటీలలో జిల్లా నుం చి నలుగురు విద్యార్థులు పాల్గొంటున్నారని సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ ఎ.రామారావు తెలిపారు. తొలి రోజు బంగారు పతకం సాధించిన యశ్వంత్ తెర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి అని తెలిపారు. విజేతను డీఈఓ యు.మాణిక్యం నాయుడు, సెక్టోరియల్ అధికా రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బోధన సిబ్బంది అభినందించారు.

పోక్సో కేసు నమోదు

సంతకవిటి: మండలంలోని తమరాం గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన కోరుకొండ విజయ్‌కుమార్ దాడి చేయడంతో పోక్సో కేసు నమోదు చేశామని ఎస్ఐ ఆర్.గోపాల రావు సోమవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరా లు.. తమరాం గ్రామంలో పక్క పక్క ఇళ్లల్లో నివ సిస్తున్న విజయ్‌కుమార్ భార్య పద్మ, బాలిక ప్రతిరోజు మాట్లాడుకుంటుండడంతో బాలిక తన భార్యకు ఏదో చెడుగా చెబుతుందనే అనుమానం తో సోమవారం ఉదయం 10 గంటల సమయంలో విజయ్‌కుమార్ బాలికపై దాడి చేశాడు. తనపై దాడి చేశాడని బాలిక ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఆర్.గో పాలరావు తెలిపారు.

చేపల మృత్యువాత



కోనేరు చెరువులో మృతి చెందిన చేపలను బయటకు తీస్తున్న మత్స్యకారులు

గుమ్మలక్ష్మీపురం (కురుపాం): కురుపాం మండల కేంద్రంలోని సంతకోనేరు చెరువులో నాలుగు రోజు లుగా చేపలు మృత్యువాత పడుతున్నాయి. సోమవారం వందల సంఖ్యలో చేపలు మృతి చెంద డాన్ని గమనించిన మత్స్యకారులు దుర్గారావు, కామయ్య, శ్రీను ఆందోళన వ్యక్తం చేశారు. చెరు వులో రూ.1.20లక్షల వరకు పెట్టుబడి పెట్టి చేప లను పెంచుతున్నామని, కొద్ది రోజుల్లో చేతికంది వచ్చే సమయంలో ఇలా మృత్యువాత పడడంతో తీవ్రంగా నష్టపోయామని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉన్న డ్రైనేజీ నుంచి వచ్చే నీరు చెరువులో కలవడం వల్లే చేపలు మృతి చెందుతున్నాయని వారు ఆరోపించారు. అధికా రులు స్పందించి డ్రైనేజీ నీరు చెరువులో కలవకుం డా చర్యలు తీసుకోవాలని, నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని వారు కోరారు. సమాచారం తెలుసు కున్న వైస్ సర్పంచ్ ఆదిల్, పంచాయతీ కార్యదర్శి వెంకటనాయుడు చెరువును పరిశీలించారు. డ్రైనేజీ నీరు చెరువులో కలవకుండా దారి మళ్లించే చర్యలు తీసుకున్నారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య



శ్రీహరి (ఫైల్)

బొబ్బిలి రూరల్: మం డలంలోని మెట్టవలస గ్రామానికి చెందిన కొం డపల్లి శ్రీహరి(22) సోమవారం సాయం త్రం గున్నతోటవలస గ్రామం వద్ద బొబ్బిలి నుంచి విజయనగరం వైపు వెళ్తున్న రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి మర ణానికి కారణాలు తెలియాల్సి ఉంది. మృ తుడు శ్రీహరి తండ్రి శ్రీను డ్రైవర్ కాగా శ్రీహరి టాటా మేజిక్ వాహనాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. శ్రీహరికి సోదరుడు తేజ విద్యాభ్యాసం చేస్తున్నాడని స్థానికులు తెలిపారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సీహెచ్ సీకి తరలించారు.

ఉరి వేసుకొని వ్యక్తి మృతి



ఉరి వేసుకొని మృతి చెందిన రాజేష్

పూసపాటిరేగ : మం డల కేంద్రమైన పూస పాటిరేగ వాటర్ ట్యాం కు సమీపంలో అప్పులు బాధ తట్టుకో లేక అనుమానాస్పద స్థితిలో వ్యక్తి ఉరి వేసు కొని సోమవారం ఉదయం మృతి చెం దాడు. వివరాల్లోకి వెళ్తే... స్థానికులు బం ధువులు అందించిన వివరాల మేరకు విజయవాడకు చెందిన కొమ్ముకూరి రాజేష్ (35) గత కొంత కాలంగా పూసపాటిరేగ పెట్రోల్ బంకు సమీపంలో హోటల్ నిర్వహిస్తూ జీవనం సాగించేవాడు. ఇటీవల కాలంలో హోటల్ నిర్వహణలో నష్టాలు రావడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారు. భార్య నెలరోజులు క్రితం పుట్టింటికి వెళ్లిపోవడంతో రాజేష్ ఒక్కడే ఇంట్లో వుంటు న్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందాడు. రాజే ష్‌కు భార్య లక్ష్మి, ఇద్దరు ఆడపిల్లలు వున్నారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టు మార్టం నిమిత్తం సుందరపేట ఆస్పత్రికి తర లించారు. పూసపాటిరేగ ఎస్ఐ ఐ.దుర్గాప్ర సాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పరిష్కార వేదికకు అర్జీల వెల్లువ



వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

- రెవెన్యూ అర్జీలే ఎక్కువ



కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావినతుల పరిష్కార వేదికకు అర్జీదారుల తాకిడి

విజయనగరం అర్బన్: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా వినతులు పరిష్కార వేదికకు అర్జీదారుల తాకిడి వెల్లువెత్తింది. జిల్లా కేంద్రాలకు అర్జీదారులు రావాల్సిన పని లేకుండా గ్రామ స్థాయిలో సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ సదస్సుల పేరుతో దాదాపు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమాల ప్రభావం కనపడలేదు. సదస్సుల్లో పరిష్కారం దొరక్క ఎప్పటిలాగే అర్జీదారుల తాకిడి పెరిగింది. సోమవారం పరిష్కార వేదికకు 205 వినతులు అం దాయి. వీటిలో అత్యధికంగా 138 వినతుల వరకు రెవెన్యూ శాఖకు చెందినవే ఉన్నాయి. తరువాత స్థానంలో పింఛన్లు మంజూరు చేయాలని డీఆర్డీ ఏకు 22, పంచాయతీకి 10, మున్సిపాలిటీకి చెం దినవి 8, విద్యా శాఖకు 8, వైద్య శాఖకు 6, హౌసిం గ్‌కు 3, మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. అర్జీల స్వీకరణ ప్రక్రియలో కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తోపాటు, జేసీ సేతు మాధ వన్, డీఆర్ఓ శ్రీనివాసమూర్తి, డిప్యూటీ కలెక్టర్లు మురళి, ప్రమీల గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భం గా కలెక్టర్ డాక్టర్ అంబేడ్కర్ మాట్లాడుతూ గడువు లోపలే వినతులను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. రీ ఓపెన్ కేసులు ఉండకుండా పరిష్కారాలు స్పష్టంగా ఉండాలని సూచించారు.

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడండి

- కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్
- పీజీఆర్ఎస్‌కు 147 వినతులు



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్

పార్వతీపురం టౌన్: పీజీఆర్ఎస్‌కు వచ్చిన విన తులు సొంత సమస్యలుగా భావించి పరిష్కార దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్ర సాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యా లయ ఆవరణలో సోమవారం నిర్వహించిన పీజీఆ ర్ఎస్‌లో 147 అర్జీలను స్వీకరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. అర్జీల పరిష్కారాన్ని వేగవంతం చేసే ప్రక్రియలో ఎటువంటి తప్పిదాలకు తావివ్వద్దన్నారు. పరిష్కా రమయ్యే సమస్యలతో అర్జీదారులు సంతృప్తి చెం దాలని పునఃప్రారంభం కారాదని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, డీఆర్ఓ హేమలత, ఎస్‌డీసీ పి.ధర్మచంద్రారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ ఎం.సుధారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలలో కొన్ని ఇలా..

- 25 కుటుంబాల నివాసం ఉండే గుమ్మలక్ష్మీపురం మండలం కొండబిన్నిడి గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక అత్యవసర పరిస్థితిలో తీవ్ర ఇబ్బందు లకు గురవుతున్నామని, ఆ గ్రామానికి చెందిన గిరి జనులు వినతిని అందజేశారు.
- కురుపాం మండలం పెద్దగొత్తిలిలో సచివాల యం, రైతు భరోసా కేంద్ర నిర్మాణం పనులు అసం పూర్తిగా ఉన్నాయని, ప్రస్తుతం పాత పంచాయతీ భవనం పాడవ్వడంతో వర్షం నీరు కారుతుందని, పరిపాలనకు ఆటంకం కలుగుతుందని, నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామ సర్పంచ్ పి.టి.లో కనాథం వినతిని అందజేశారు.

పరిశీలించి పరిష్కరించాలి

- ఎస్పీ ఎస్‌వీ మాధవ్‌రెడ్డి



ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ ఎస్‌వీ మాధవ్‌రెడ్డి

పార్వతీపురం రూరల్: జిల్లా పోలీసు శాఖ కార్యాల యానికి ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన ఫిర్యాదులను, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలిం చిన అనంతరం ఫిర్యాదులు వాస్తవాలైతే చట్టపర మైన చర్యలతో పరిష్కరించాలని ఎస్పీ ఎస్‌వీ మాధవ్‌రెడ్డి సూచించారు. సోమవారం తన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో కుటుంబ కలహాలు, భర్త అత్తారిం టి వేధింపులు, భూ ఆస్తి వివాదాలు, సైబర్ మోసాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీల వసూళ్లు, ప్రేమ పేరుతో మోసాలపై పలు అర్జీలు ఎస్పీ స్వీక రించి అర్జీదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. అనం తరం వచ్చిన ఫిర్యాదులకు సంబంధించిన స్టేషన్ సిబ్బందికి ఎస్పీ స్వయంగా ఫోన్ ద్వారా మాట్లాడి ఆ ఫిర్యాదులను వాటి పూర్వాపరాలను విచారణ చేసి వాస్తవాలు రుజువైనట్‌లైతే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సోమవారం మొత్తం 14 ఫిర్యాదులు జిల్లా పోలీసు శాఖ కార్యా లయానికి అందాయి. కార్యక్రమంలో డీసీఆర్‌బీ ఎస్ఐ ఫ్రకృద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 25 ఫిర్యాదులు



డీపీఓలో ఫిర్యాదుదారుల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎస్పీ, ఏఎస్పీ

విజయనగరంలోని పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేది కకు 25 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో భూతగాదాలకు సం బంధించి 17, కుటుంబ కలహాలకు సంబంధించి రెండు, మోసాలకు పాల్పడినవి నాలుగు, ఇతర అంశాలకు సంబంధించి రెండు ఫిర్యాదులు అందాయి. వీటికి స్పందించిన ఎస్పీ వకుల్ జిందల్ సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడి ఏడు రోజుల్లో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఏఎస్పీ సౌమ్యలత, ఎస్‌బీ సీఐలు లీలారావు, చౌదరి, డీఎస్ఆర్‌పీ ఎస్ఐ రాజేష్ తది తరులు పాల్గొన్నారు.

- విజయనగరం క్రైం

అట్రాసిటీ కేసుపై డీఎస్పీ దర్యాప్తు



ఆర్‌కే కాంప్లెక్స్‌లో సెల్‌ఫోన్‌లో నమోదైన సీసీ ఫుటేజీని పరిశీలిస్తున్న డీఎస్పీ రాఘవులు

రాజాం సిటీ: జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి పొగిరి సురేష్‌పై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన విషయం తెలిసిందే. దీనిపై చీపురుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు సోమవారం దర్యాప్తు చేశారు. ఘటన జరిగిన ఆర్‌కే కాం ప్లెక్స్ వద్దకు చేరుకుని తొలుత ఫిర్యాదుదారుడు చిత్తిరి నాగరాజు వద్ద వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనం తరం కాంప్లెక్స్‌లో అమర్చిన సీసీ ఫుటేజీలను పరిశీలిం చారు. ఆయన వెంట ఎస్సై వై.రవికిరణ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పోక్సో కేసులో నిందితుడికి పదేళ్లు జైలు

విజయనగరం క్రైం : ఏడాది క్రితం జిల్లాలోని బొబ్బిలిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి పదేళ్లు జైలు శిక్ష, రెండు వేలు జరిమానాను పోక్సో న్యాయమూర్తి నాగ మణి సోమవారం విధించారని ఎస్పీ వకుల్ జిందల్ తెలి పారు. ఆయన తెలిపిన వివరాలు... పార్వతీపురం జిల్లా గుమ్మలక్ష్మీపురానికి చెందిన 16ఏళ్ల బాలిక ఏకలవ్య పాఠశాలలో చదువుతోంది. తన అవసరాల కోసం మామయ్యను డబ్బులు అడగగా బొబ్బిలిలో ఉంటున్న తన స్నేహితుడికి వద్దకు వెళ్లి తీసుకోమని చెప్పారు. బొ బ్బిలిలో ఉన్న మామయ్య స్నేహితుడు మోహన్‌కు సదరు బాలిక కలిసి డబ్బులు అడిగింది. అయితే డబ్బులు ఇస్తానని చెప్పిన మోహన్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. జరిగిన దారుణంపై పార్వతీపురం వచ్చి తన మామయ్యకు చెప్పడంతో వెంటనే 112కి ఫిర్యాదు చేశారు. పార్వతీపురం పోలీసులు జీరో ఎఫ్ఐ ఆర్ నమోదు చేసి కేసును బొబ్బిలికి బదిలీ చేశారు. బొబ్బిలి సీఐ సతీష్‌కుమార్ పోక్సో కేసు నమోదు చేశారని ఎస్పీ చెప్పారు.

ఆరు మాసాలలో కేసు ప్రాసిక్యూషన్‌ను పూర్తి చేసి కోర్టులో ఆధారాలు సమర్పించడంతో మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగినట్టు రుజువు కావడంతో పోక్సో న్యాయమూర్తి నాగమణి నిందితుడికి పదేళ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చినట్టు ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖజానారావు వాదనలు వినిపించగా బొబ్బిలి సీఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో హెచ్‌సీ మన్మథరావు, సీఎంఎస్ కానిస్టేబుల్ రామకృష్ణ సాక్షులను కోర్టులో హాజరు పరిచారని ఎస్పీ ఈ సంద ర్భంగా తెలిపారు.